# గుర్తుపట్టగలవు

రాలేనేమో చిన్నీ

రాలేనేమో మళ్ళీ

అయినా సరే–

రాత్రి మాత్రం దీపం ఆర్పేయక

నా రాకను నీవు గుర్తించగలవు చిన్నీ

పరిమళ యామిని పరవశించి పాడుతుంది

రాత్రిపాట వినేందుకు కీచురాయి సద్దుచేయదు

తరుశాఖల్లో మిణుగుర్లు ఒక్కసారి వెలిగిపోతాయి

నిదురిస్తున్న ఓ పక్షి కిలకిలమని పలవరిస్తుంది

రాలేనేమో చిన్నీ

రాలేనేమో మళ్ళీ

నా రాకను నీవు గుర్తించ గలవు చిన్నీ

నా నీడను సైతం

నీవు గుర్తుపట్టగలవు చిన్నీ . .

20.03.91